

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

## జయశంకర్‌కు నివాళి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అందరికి స్ఫూర్తి దాయకమని, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. ప్రతి పౌరుడు, ఉద్యోగి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే అదే ఆయనకు ఇచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి, లా ఒఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# పథకాలకు పెద్దరికం తీసుకోండి

**సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే**

**సర్పంచ్‌లకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పిలుపు**



వికారాబాద్ మండల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలాన్నింటిని ప్రజలోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచ్‌లదేనని శాసనభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశము హాలు నందు జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి సమాచారం అందించాలని, శాఖల వారిగా సమస్యలు, అవసరమైన పనుల వివరాలను అందిస్తే సాద్యమైనంత తొందరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి, ప్రజలు ఫోన్ చేస్తే తప్పని సరిగా స్పందించాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరించి వాటిని పరిష్కరించాలన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి పథకాల ద్వారా ప్రయత్నాలు చేశానని, గత ప్రభుత్వం పదేళ్ళు ఈ ప్రాజెక్టును నిరక్ష ్యల్ల చేయడంతో, పనులు జరుగలేదని తెలిపారు. ప్రస్తుతం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్ళు దగ్గరి ప్రాంతం వరకు వస్తున్నాయని, తమకు కూడా ఇప్పించాలని కోరగా ముఖ్యమంత్రి సరే అన్నారని తెలిపారు. వికారాబాద్ ప్రాంతానికి సాగు, తాగు నీరు ఇచ్చే బాధ్యత తనదేనని ఈ సందర్భంగా స్పీకర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై సర్పంచులు, వార్డు మెంబర్‌లు పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ,మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసు కోవచ్చాన్నారు. ఎలినినో వల్ల రైతులు పంట నష్ట పోకుండా కూరగాయలు, ఆయిల్ ఫార్మ్ పంటల పై దృష్టి సారించేలా రైతులకు అవగాహనా కలిపించాలన్నారు. జిల్లా ఎస్‌పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ప్రజా స్వామ్యం బలోపేతం కావాలంటే అన్ని శాఖలు సమన్వయము తో పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు జరిగితే నేరాలు జరిగే అవకాశం ఉండదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ సుధీర్,ఎంపీడీఓ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాభావంలో:

# ఆరుతడి పంటల బాట!

## ఆదర్శప్రాయంగా కందుకూరు రైతులు



గుమ్మడవెల్లి గ్రామంలో రైతు మనీష్ రెడ్డి అవలంబిస్తున్న శాస్త్రీయ విధానాలను తెలుసుకుంటున్న నీతి ఆయోగ్ బృందం సభ్యులు

**★నీతి ఆయోగ్ బృందం ప్రశంసలు ★పామాయిల్, కూరగాయల తోటలు సందర్శన ★ఇతర గ్రామాల రైతులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు**

**కందుకూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ఈ ఏడాది ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, రైతులను వరి వంటి నీటి వినియోగం ఎక్కువ ఉండే పంటల నుంచి ఆరుతడి పంటల వైపు మళ్లించేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతున్నాయి. సాగునీటి ఇబ్బందులను అధిగమిస్తూ, నాటి వాతావరణానికి అనుగుణంగా రైతులు కొత్త సాగు పద్ధతులను వేగంగా అందిపుచ్చుకుంటున్నారు.

ఈ క్రమంలో కందుకూరు మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో రైతు మనీష్ రెడ్డి సాగు చేస్తున్న పామాయిల్ తోటను గురువారం కేంద్ర నీతి ఆయోగ్ సభ్యుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రైతు చూపుతున్న శ్రద్ధను, చెట్ల ఎదుగుదలను చూసి నీతి ఆయోగ్ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పామాయిల్ పంటల సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలుస్తోందని కొనియాడారు. రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండే పామాయిల్ సాగును మరిన్ని ప్రాంతాలకు విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలని హార్టీకల్చర్ అధికారులకు సూచించారు. అనంతరం లేమూరు గ్రామంలో రైతు అబీద్ అహ్మద్ సాగు చేస్తున్న కూరగాయల తోటలను బృందం సందర్శించింది. నూతన వంగడాలను శాస్త్రీయ విధానంలో పండించడం వల్ల కూరగాయల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు పేర్కొన్నారు. కూరగాయల సాగుతో పాటు పాడి పరిశ్రమను అనుబంధంగా చేపట్టిన రైతును వారు ప్రశంసించారు. వ్యవసా యంలో ఇలాంటి సమగ్ర సాగు విధానాలను పాటించడం వల్ల రైతుల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కుతుందని, ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు ఉంటాయని వివరించారు.

రైతుల ఆసక్తితో పాటు, ఆయా ప్రాంతాల నేల స్వభావాన్ని బట్టి తగిన పంటలు వేసేలా వారిని చైతన్యవ రచాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో నీతి ఆయోగ్ సభ్యురాలు ఆశా శర్మ, రూపస్ తో పాటు ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ సరోజినీ, ఉద్యాన శాఖ అధికారులు సురేష్, సౌమ్య, సుమంత్, శ్రవణ్, మల్లేష్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### అదనపు కలెక్టర్ చేతుల మీదుగా

# అన్నప్రాసన..అక్షరాభ్యాసం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని అంగన్‌వాడి పిల్లలకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ స్వయంగా అక్షరాభ్యాసం చేయించి తరువాత ఆయన పిల్లలకు పౌష్టికాహారం తినిపించారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు మహిళా ప్రాంగణం కూకట్‌పల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణిలను, బాలింతలను, పిల్లలను ఆహ్వానించారు. గర్భిణీ లకు శ్రీమంతాలు నిర్వహించారు. ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని, మూడేళ్ల పిల్లలకు అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి పాలు ఇవ్వటం వల్ల తల్లికి, బిడ్డకు ప్రయోజనాలు కలుగనున్నట్లు తెలిపారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం వల్ల తల్లికి బిడ్డకు ఆత్మీయ సంబంధం ఏర్పడుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు టీకాలులా పనిచేస్తుందన్నారు. మేధాశక్తి కూడ పెరుగుతుందని, ప్రసవమైన వెంటనే తల్లి బిడ్డకు మురుగు పాలు పట్టాలని అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని, 6నెలల పాటు తల్లిపాలు మాత్రం ఇవ్వాలన్నారు. ఏడవ నెల నుంచి అదనపు ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు. తల్లులందరికి తల్లి పాల ప్రాముఖ్యతను మహిళా శిశు శాఖ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది వివరించాలని ఆమె సూచించారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇచ్చేలా ప్రోత్సహించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సిడిపిఓ, కూకట్‌పల్లి డిఎం, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**✦సిలిండర్‌కు 1 నుండి 2 కిలోలు తుస్సు ✦ఇంటి డెలివరీకి రూ.40 అదనపు బాదుడు ✦గృహ సిలిండర్లు హోటళ్లకు మళ్లింపు ✦బ్లాక్ మార్కెట్‌లో రూ.2,000 వరకు విక్రయం ✦ప్రశ్నిస్తే గ్యాస్ ఏజెన్సీ దౌర్జన్యం! ✦ఫిర్యాదులు చేసినా పట్టించుకోని పౌరసరఫరాల శాఖాధికారులు ✦పజాదర్బార్‌కు బాధితులు!**

## బిల్లులో వాత

# బరువులో కోత





**పరిగి టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ గురుదత్త భారత్ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలకు నిలయంగా మారింది. వినియోగదారుల నుంచి ఇష్టారాజ్యంగా అదనపు వసూళ్లకు పాల్పడుతూ వారిని నిలువునా ముంచుతున్నారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన సిలిండర్ బరువులో 1 కిలో నుంచి 2 కిలోల వరకు తక్కువగా ఉంటోందని స్థానిక వినియోగదారులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇటీవల మండల పరిధిలోని ఒక గ్రామంలో అనుమానం వచ్చిన గ్రామస్థులంతా కలిసి బహిరంగంగా కొన్ని సిలిండర్ల తూకాన్ని పరిశీలించగా, బరువు తక్కువగా ఉన్నట్లు స్పష్టంగా తేలింది. ఈ ఏజెన్సీ పరిధిలోని కుల్కచర్ల, చౌడాపూర్, వెన్నచేడ్, గండేడ్, మహమ్మదాబాద్ తదితర ప్రాంతాల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న సకాలంలో సిలిండర్లను పంపిణీ చేయకపోవడమే కాకుండా, అంతారం, చౌడాపూర్ వంటి గ్రామాల్లో అక్రమ నిల్వ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఎటువంటి రక్షణ జాగ్రత్తలు తీసుకోకుండా నిర్వహిస్తున్న ఈ నిల్వ కేంద్రాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వాహనంలో ఇంటింటికీ వెళ్లి డెలివరీ ఇస్తూ బిల్లు కాపీ ఇవ్వాల్సి ఉండగా, డెలివరీ ఛార్జీల పేరిట ఒక్కో సిలిండర్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇలా నెలకు లక్షల్లో అక్రమ ఆర్జన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, గృహ అవసరాలకు ఇచ్చే రాయితీ (సబ్సిడీ) సిలిండర్లను హోటళ్లకు మళ్లించి బ్లాక్ మార్కెట్‌లో రూ.1500 నుండి రూ.2000 వరకు విక్రయిస్తున్నారు. గతంలో ఓ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు పౌర సరఫరా కార్యాలయానికి ఫిర్యాదు చేసినా, అధికారులు నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టారని స్థానికులు మండిపడుతున్నారు.

మూడు రోజుల క్రితం తూకం తక్కువగా వస్తోందని మళ్లీ ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంతో, రాబోయే సోమవారం జరిగే ప్రజాదర్బార్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులు, గ్యాస్ ఏజెన్సీపై నేరుగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ, బిపిసిఎల్ ఉన్నతాధికారులు స్పందించి శ్రీ గురుదత్త భారత్ గ్యాస్ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌లు, శాఖల అధికారులు

# పంచాయతీ కరెంట్ బిల్లులు కట్టలేం

**అధికారులకు తేల్చిచెప్పిన దౌల్తాబాద్ మండల సర్పంచులు**

**ఏఈ గైర్హాజరుపై తీవ్ర అసహనం**

**కొత్త పంచాయతీలకు స్థానికంగానే రేషన్ ఇవ్వాలని డిమాండ్**

**దౌల్తాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన మండల సమీక్షా సమావేశం ప్రజా సమస్యలపై వాడివేడిగా సాగింది. మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు ఎజెండాలోని అంశాలను చదివి వినిపించిన అనంతరం, సర్పంచులు తమ గ్రామాల సమస్యలను అధికారుల ముందుంచడంతో చర్చ వేడెక్కింది.

**ఇందిరమ్మ ఇళ్ల కోటా పెంచండి**

ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ఆయా గ్రామాలకు అదనంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.

**బస్సు లేక అవస్థలు పడుతున్నాం**

ఆయా గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**రేషన్ కోసం పొరుగూరు వెళ్లటం కష్టంగా ఉంది**

అలాగే, నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల ప్రజలు రేషన్ బియ్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, స్థానికంగానే రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**కరెంట్ బిల్లులపై ఇంత బాదుడా!**

ఇక సమావేశానికి దౌల్తాబాద్ విద్యుత్ శాఖ ఏఈ గైర్హాజరు కావడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు వస్తున్న కరెంట్ బిల్లులు విపరీతంగా ఉన్నాయని, వాటిని తాము చెల్లించలేమని సర్పంచులందరూ మూకుమ్మడిగా తేల్చిచెప్పేశారు.

**ఉన్నతాధికారులకు నివేదిస్తా: ఎంపిడివో హామీ**

సర్పంచులు లేవనెత్తిన సమస్యలపై మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్‌బాబు స్పందిస్తూ.. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను రికార్డు చేసి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

**శాఖల మధ్య సమన్వయం ఉండాలి**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేస్తేనే మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ శాఖలన్నీ పరస్పర సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఆర్ఓ వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పాములు పట్టే వ్యక్తికే పాముకాటు!

**కందుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అతను రోజూ విషసర్పాలతో ఆటలాడతాడు. ఎక్కడ ఎలాంటి పాము అలజడి వినిపించినా ఒక్క ఫోన్ కాలతో క్షణాలతో వాలిపోయి ఏ మూల దాక్కున్నా ఇట్టే పట్టేసి అందరూ ఊపిరి పీల్చుకునే విధంగా భరోసా ఇస్తాడు. కానీ ఈసారి సీన్ తిరగబడింది! మండల పరిధిలోని

**నాకేం కాదంటూ వైద్య సేవలకు నిరాకరణ**

**108 సాయంతో బలవంతంగా ఉస్మానియాకు తరలింపు**

**తప్పిన ప్రాణాపాయం**

గూడూరు గ్రామానికి చెందిన మొగిలి దశరథకు గురువారం ఉదయం ఓ విషసర్పం కాటేసింది. కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కానీ దశరథ మాత్రం పాము కరిస్తే నాకేం కాదులే.. అని వైద్యసేవలకు నిరాకరించాడు. అయినా కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేయగా, ఈఆర్సీ డాక్టర్ శివ, టెక్నీషియన్ భూపతిల సహాయంతో అంబులెన్స్‌లోనే అత్యవసర వైద్య సేవలు అందిస్తూ



వైద్య సేవలకు నిరాకరించి ప్రాణం మీదకు తెచ్చుకున్న దశరథ్‌ను ఉస్మానియాకు తరలిస్తున్న దృశ్యం

మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సర్పం కాటేస్తే విషం సాధారణంగా రక్తంలో ప్రవహిస్తుందని వైద్యులు తెలిపారు. అయితే, పాము కాటేసే సమయంలో రక్తనాళాలతో సంబంధం లేకుండా కేవలం కండరంపైనే కాటు వేస్తే విష ప్రభావం కొంత తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాము కాటు వేసిన సమయంలో కలవరపాటుకు గురికాకుండా, మూఢనమ్మకాల జోలికి పోకుండా 108 ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# కాళేశ్వరానికే ఎసరు!

**ప్రాజెక్టుకు ప్రభుత్వం కేటాయించిన భూములను దాచిపెట్టి ప్లాట్లు విక్రయం**

**ఆరు ఏళ్లుగా ప్రత్యామ్నాయం పేరుతో రియాల్టర్ కాలయాపన..**

**మేడ్చల్‌లో అనుమతులు లేని వెంచర్ల పేరిట కోట్లలో మోసం**

**వ్యాపారి సుభాష్‌రెడ్డిపై కేసు నమోదు**

**మేడ్చల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** అనుమతులు లేవు.. ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూములు అని తెలిసీ అమాయక ప్రజలకు ప్లాట్లు విక్రయించి కోట్లలో మోసానికి పాల్పడిన ఘరానా రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవహారం మేడ్చల్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... చింతల్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కల్లూరి సుభాష్‌రెడ్డి ఎస్ఆర్ వెంచర్ పేరిట మేడ్చల్ మండలంలోని రావల్కోల్ గ్రామానుబంధ గూడెం తండాలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక వెంచర్ ఏర్పాటు చేశాడు. 2019వ సంవత్సరంలోనే కాళేశ్వరం కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకుంది. అయితే ఈ విషయాన్ని పూర్తిగా దాచిపెట్టిన సుభాష్‌రెడ్డి, 2020లో బాధితులకు హడావిడిగా ప్లాట్లను విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. ఈ వెంచర్‌లో దాదాపు 70 మంది ప్లాట్లు కొనుగోలు చేయగా, అందులో సగానికి పైగా ప్లాట్లు కాళేశ్వరం కాలువ నిర్మాణ పరిధిలోకి వెళ్లిపోయాయి.

బాధితులు తమ ప్లాట్ల గురించి వ్యాపారిని ప్రశ్నించగా, అదే ప్రాంతంలో మరో వెంచర్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయంగా ప్లాట్లు ఇస్తానని నమ్మబలికాడు. అయితే గత ఆరు సంవత్సరాలుగా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ వస్తున్నాడే తప్ప ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇవ్వలేదు. దీంతో తీవ్ర వేదనకు గురైన బాధితులు చివరకు మేడ్చల్ పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

బాధితుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కల్లూరి సుభాష్‌రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

గతంలోనూ పలు మోసాలు నిందితుడు సుభాష్‌రెడ్డి గతంలో కూడా మేడ్చల్ మండలంలోని లింగాపూర్, మైసిరెడ్డిపల్లి, రావల్కోల్ గ్రామాల్లో అనుమతులు లేని వెంచర్లు ఏర్పాటు చేసి పలువురిని మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని బాధితులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్ఆర్ వెంచర్ అసలు నామరూపాలు లేకుండా పోయిందని, ముందూ వెనకా ఆలోచించకుండా అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి తమలా ఎవరూ మోసపోవద్దని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఫోటో కెఎస్ఆర్ః 4ః నాగారంలో జరిగే బోనాల ఉత్సవాలకు రావాలని

## బోనాలకు రావాలని మంత్రి సీతక్కకి ఆహ్వానం

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్త:**ఈ నెల 9వ తేదీన నాగారంలో జరుగబోయే బోనాల ఉత్సవాలకు రావాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కకి గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి అంజిరెడ్డి ఆహ్వానించారు.అలాగే సీఎం సోదరుడు అనిల్‌రెడ్డి కలిసి బోనాల ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు,సీనియర్ నాయకులు చిన్నంరాజు సతీష్,గణపురం కొండల్‌రెడ్డి,తాలీ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే ఖరీదైన ఫోన్..ఆన్‌లైన్ మోసం

-రూ.33,500 చెల్లింపుతో డూప్లికేట్ పోన్

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఫేస్‌బుక్ యాడ్ ద్వారా తక్కువ ధరకే లగ్జరీ ఫోన్ ఇస్తామని ఆన్‌లైన్ మోసం చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌కు చెందిన గుమ్మడి నవీన్ (28) అనే వ్యక్తి ఆన్‌లైన్ సైబర్ మోసానికి గురైనట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు. బాధితుడు గుమ్మడి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జులై 13వ తేదీ సాయంత్రం సమయంలో తన ఫేస్‌బుక్ ఖాతాలో వీడియోలు చూస్తుండగా సాంసంగ్ ఎస్24అల్ట్రా స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన ఒక ప్రకటన కనిపించింది. దానిపై క్లిక్ చేయగా సైబర్ నేరగాళ్ల వాట్సాప్ నంబర్లకు (7814054625, 7973677652) మెసేజ్ వెళ్ళింది. సదరు వ్యక్తులు ఒక సంవత్సరం వారంటీతో రూ.30,000లకే ఫోన్ అందిస్తామని బాధితుడిని నమ్మించారు. తక్కువ ధరకు ఫోన్ వస్తుందనే ఆశతో బాధితుడు మొదటగా బుకింగ్ నిమిత్తం రూ. 500 ఫోన్‌పే ద్వారా పంపాడు. అనంతరం బుకింగ్ కాలేదని చెప్పడంతో మరో రూ.3,500లు చెల్లించాడు. బాధితుడి చిరునామాకు ఫోన్ పార్శిల్ పంపామని నమ్మించిన నేరగాళ్లు, డెలివరీ సమయంలో బాధితుడి వద్ద నుండి రూ.29,500లు వసూలు చేశారు. తీరా బాక్స్ ఓపెన్ చేసి చూడగా అందులో ఒరిజినల్ ఫోన్‌కు బదులుగా డూప్లికేట్ ఫోన్ ఉంది. దీనిపై బాధితుడు నిందితులను ప్రశ్నించగా, ఫోన్ తిప్పి పంపితే డబ్బులు రిఫండ్ చేస్తామని చెప్పి నాన్చుతూ ఇప్పటివరకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేసి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవి)లో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను చూసి, తక్కువ ధరకు ఖరీదైన ఫోన్లు లేదా ఇతర వస్తువులు వస్తున్నాయని నమ్మి అపరిచిత వ్యక్తులకు ముందస్తుగా డబ్బులు పంపి మోసపోవద్దని, ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి సూచించారు.




## బలహీన వర్గాలను పీక్కు తినేది రెడ్డిలే...

**వికారాబాద్,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లను పీక్కు తినేది రెడ్డిలేనని, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలో ఉన్న చాయ బంక్వెట్ హాల్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. వికారాబాద్ అంటేనే ఎత్తైన కొండలు, చల్లని వాతావరణం పచ్చని చెట్లతో స్వర్గంలా ఉంటుందన్నారు. ఈ పచ్చని కొండల్లో పక్షులు, కుందేలు, జింకలు ఉంటాయని, వీటితో పాటుగా వన్యమృగాలు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో అమాయక ప్రజలు ఉన్నారని, అవసరమైతే ఆత్మహత్యలు చేసుకుంటారు తప్ప గౌరవంతో బతుకుతారని చెప్పారు. ఇక్కడ మంచి మనుషుల మధ్య మానవ మృగాలు ఉన్నాయని, జిల్లాలో లక్షల్లో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలను పీక్కుతినే రెడ్డిలు ఉన్నారని, ఆటవిక మృగాలే ఈ రెడ్డిలు అని సరిపోల్చారు.

భూ వ్యాపారాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై బీసీ,ఎస్సీ, ఎస్టీలు ఎలా యుద్ధం చేస్తారని, ఎలా గెలుస్తారని ప్రశ్నించారు. రెడ్ల చేతుల్లోనే భూములు, సంపద ఉందని, మరి 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ప్రాతినిధ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. మన వర్గాల్లో ఇంకా బానిసత్వం నడుస్తుందని, 10 ఓట్లు లేని రెడ్లు రాజకీయం చేయడానికి ఏమి హక్కు ఉందని ప్రశ్నించారు. అప్పట్లోనే పూలే ,సాహు మహారాజ్ వంటి వారు పోరాటాలు చేశారు. వారి దారిలో నడిచే వారు మనకు ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. అన్ని పార్టీలలో ఆ రెడ్లేనని, ఏ గ్రామానికి పోయిన వారే గ్రామాన్ని మింగుతున్నారని ధ్వజమెత్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లలో విప్లవము రావాలని,4 కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లను మనమే ఆర్గనైజ్ చేసుకోవాలన్నారు. తెలంగాణ గడ్డ పై పునర్నిర్మాణం చేసేందుకు జేఏసీ వచ్చిందని, నాయకత్వం కనుమరుగైతే రెడ్డి గారే దోచుకుంటారన్నారు.జిలాల్లోని కడ్లాపూర్, రాపోల్ గ్రామంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ ల భూములను దోచుకునేందుకు రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని, బీసీ ఎస్సీ ఎస్టీల వద్ద భూములు లేకుండా చేసేందుకు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అన్ని రంగంలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనకై జేఏసీ యుద్ధం చేస్తుందన్నారు. తెలంగాణ గడ్డపై బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జెండా పాతుతామని, రాబోయే ఎన్నికల్లో ఓట్లను అమ్ముకోకుండా చూడాలని, ఓట్లను కొనేందుకు వచ్చిన వారిని తరిమి కొడతామని హెచ్చరించారు. రెడ్ల వ్యవస్థను కూల్చి అణగారిన వర్గాలను సింహాసనం పై కూర్చోబెట్టడమే తన ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్,రాష్ట్ర నాయకులు తులసి, రవీందర్, రాజ్ కమల్, గుడిసె బాలయ్య ముదిరాజ్, మల్లికార్జున్, రాజలింగం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదానికి సంభందించిన కేసులో ఓ వ్యక్తికి రిమాండ్

ఎస్ఐ భరత్ భూషణ్

**మోమిన్‌పేట్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** భూవివాదానికి సంభందించిన ఛీటింగ్ కేసుతో ఓ వ్యక్తిని రిమాండ్ కు పంపిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మోమిన్‌పేట్ మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ తండ్రి రామయ్య, మోమిన్‌పేట మండలానికి చెందిన వ్యక్తిపై పిర్యాదుద్వారా వివరాలు సేకరించగా దర్యాప్తులో విషయము తెలిసిన వివరాల ప్రకారం గత నెల 27.07.26 నాడు మేకల శ్రీనివాస్, మేకల నాగేశ్ మరియు మేకల శోభారాణి ఈ ముగ్గురు కలిసి మంతెన కృష్ణం రాజు కు సంభందించిన భూమిలోకి పలుమార్లు దౌర్జన్యంగా ప్రవేశించి యజమానియైన కృష్ణం రాజును బెదిరిస్తూ, భూమిని సాగు చేసుకోకుండా అడ్డుపడినట్లు పిర్యాదులో పేర్కొనబడింది.

అదే విధంగా ఇట్టి భూమి వివాదానికి సంభందించి మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్లో మేకల శ్రీనివాస్, మేకల నాగేశ్, శోభారాణిల పై గతంలో కూడా పలు కేసులు నమోదైనట్లు రికార్డులద్వారా తెలిసిందని తెలిపారు. ఈ క్రమంలో నేడు అనగా 06.080,26, గురువారం రోజు మేకల శ్రీనివాస్ ను గౌరవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వికారాబాద్ వారి సమక్షంలో హాజరు పరచగా న్యాయస్థానం శ్రీనివాస్ కు 14, రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి, జిల్లా కారాగారానికి పంపవలెనని ఆదేసించగా తదనుగుణంగా అతడిని రిమాండ్ వారెంట్‌పై జైలుకు పంపించడం జరిగిందని ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు.

## రోడ్డు భద్రతా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో మాట్లాడతున్న జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

రోడ్డు భద్రతా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రత సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. దీనిలో జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు అమలు, రోడ్డు ప్రమాదాలను తగ్గించటానికి, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించటానికి తీసుకోవలసిన చర్యల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన రోడ్డు భద్రతా సమస్యలను పరిష్కరించటానికి భద్రతా చర్యలను సమర్ధవంతంగా అమలు చేయటానికి సంబంధితశాఖలు సమన్వయంతో మరింత బలోపేతం చేయటానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలలో కఠినంగా భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. పోలీసు, రవాణాశాఖ, రోడ్డు,భవనాలుశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, మున్సిపల్ పరిపాలన, జాతీయ రహదారుల అధికారులు దీనిలో పాల్గొని పలు రోడ్డు భద్రత విషయంపై చర్చించారు. జిల్లా రోడ్డు భద్రతా కార్యదర్శి,రోడ్లుభవనాల శాఖ ఈఈ పి.జలందర్ మాట్లాడుతూ గత సమావేశ నిర్ణయాలను తీసుకున్న చర్యలను వివరించారు. ప్రమాద ప్రభల ప్రాంతాలు, రోడ్డు సూచికల బోర్డులు ఏర్పాటు, వాహనాల వేగ నియంత్రణ, పాదచారుల భద్రత, రోడ్డు మార్కింగ్‌లు, వీధి దీపాలు, పలు అంశాలపై వివరించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు సలహాలు, సూచనలను తెలియజేశారు.

## ఈర్లపల్లిలో భూసేకరణలో కీలక ముందడుగు

-తొలి రోజే 213 ఎకరాల ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి..

**దుద్యాల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దుద్యాల్ మండల పరిధిలోని ఈర్లపల్లి రెవెన్యూ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసం చేపట్టనున్న 362 ఎకరాల 29 గుంటల భూసేకరణ ప్రక్రియలో భాగంగా అధికారులు గురువారం ఎంజాయ్‌మెంట్ సర్వేను ప్రారంభించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య నాలుగు ప్రత్యేక బృందాలతో నిర్వహించిన సర్వే తొలి రోజు ప్రశాంతంగా సాగగా, సర్వే నంబర్-88లోని 213 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయింది.

భూభారతి రికార్డుల ప్రకారం సర్వే నంబర్-88లోని అసైన్డ్ భూమిలో 29 మంది రైతుల పేర్లు నమోదై ఉండగా, ప్రస్తుతం కాస్తులో ఉన్న 65 మంది రైతులు కలిపి మొత్తం 94 మంది రైతులకు సంబంధించిన భూములను అధికారులు గుర్తించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేశారు. రైతులు స్వయంగా హాజరై తమ తమ భూముల హద్దులను చూపించి సర్వేకు సహకరించారు.

మిగిలిన 149 ఎకరాల 29 గుంటల పట్టా భూమికి సంబంధించిన సర్వే శుక్రవారం కొనసాగుతుందని తహసీల్దార్ కిషన్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా హాజరై తమ భూముల హద్దులను చూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇలాంటి సర్వేల సందర్భంగా చోటుచేసుకున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నాలుగు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందానికి ఒక తహసీల్దార్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, తాండూర్ తహసీల్దార్ తారా సింగ్, పూడూర్ తహసీల్దార్ విజయ్‌కుమార్, మోమిన్‌పేట్ తహసీల్దార్ మునీరుద్దీన్ తమ తమ బృందాలకు నాయకత్వం వహించారు.

సర్వేలో ఉప తహసీల్దార్ శివకుమార్, ఆర్ఐ నవీన్‌కుమార్, సర్వేయర్లు మహేష్, హేమలత, భాగ్యవతి, మహేష్, జీపీఓలు శ్రీనివాస్, రమేష్, గోపాల్‌తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లలో భాగంగా పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, పరిగి (కొడంగల్ ఇన్‌చార్జ్) సీఐ కొండల్‌రెడ్డి, ధరూర్ సీఐ రఘురాములు, దుద్యాల ఎస్ఐ శ్రీశైలం, కొడంగల్ ఎస్ఐ సత్యనారాయణ, దౌల్తాబాద్ ఎస్ఐ వేణుకుమార్‌తో పాటు సుమారు 100 మంది పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

అధికారుల సమన్వయం, రైతుల సహకారంతో సర్వే తొలి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని తహసీల్దార్ కిషన్ తెలిపారు. శుక్రవారం జరిగే సర్వేకు కూడా సంబంధిత

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు



ఎల్గొండగూడ పాఠశాలలో బోనాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**షాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్గొండగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పాల్గొని, పోతురాజుల వేషధారణలో విద్యార్థులు చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల చప్పుల మధ్య సాగిన ఖిబోనాల ఊరేగింపులో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు తెలంగాణ జానపద సంస్కృతిను ఇ ప్రతిబింబించే నృత్యాలు, ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమా నాయక్. విద్యార్థులు పాల్గొన్నారు.

### కౌన్సిలర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 25వార్డు కౌన్సిలర్ పెంటయ్య తండ్రి చెన్నయ్య అనారోగ్యం కారణంగా మరణించడంతో ఈ రోజు షాద్ నగర్ పద్మావతి కాలనీ స్వగృహంలో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. షాద్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ (టి.యు.జె.ఎ.సి) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమంలో వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా టి.యు.జె.ఎ.సి అధ్యక్షుడు టి.జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని అన్నారు. అలాగే గద్దర్ తన పాటలతో, ప్రజా చైతన్యంతో ఉద్యమానికి అపారమైన స్ఫూర్తిని నింపారని, అణగారిన వర్గాల గొంతుకగా జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి వంశీకృష్ణ, అర్జునప్ప, రవీంద్రనాథ్, తిరుమలయ్య, నందిగామ సురేష్, బుచ్చయ్య, క్రాంతికుమార్, బ్రహ్మచారి, గౌరేశ్వరి, నాగిళ్ల వెంకటేష్, నరసింహులు, ఎస్సార్ రామకృష్ణ, శంకర్ ముదిరాజ్, శివరాములు, వీరాచారి తదితరులు పాల్గొని జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, గద్దర్ కల్పించిన ప్రజా చైతన్యం ఎన్నటికీ మరువలేనివని, వారి ఆశయాల సాధనే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### జయ శంకర్‌కి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా షాద్ నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మరియు పాలక వర్గ సభ్యులు నివాళి అర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకట్ రెడ్డి సభ్యులు కరుణాకర్, భరత్ లహోటి , నవీన్ , సందీప్,రవి నాయక్ ,బాల శివారెడ్డి ,సి నర్సింలు, వెంకట్ రెడ్డి, సురేష్ గౌడ్,సతీష్,లైక్, తదితరులు పాల్గొన్నారు.

### పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలే తెలంగాణకు ఆదర్శం

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన గొప్ప ప్రజానాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి తొలి జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. 2001లో నల్లబెల్లి జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, అనంతరం తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సమర్థవంతంగా సేవలందించారని, 2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, అభిలాష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్ ఆశయాల మార్గంలో కెసిఆర్

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ సాధనతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ తో కలిసి పోరాడిన కేసీఆర్ అనంతరం ఆయన ఆశయాల సాధన కోసం నిరంతర కృషి చేశారని షాద్ నగర్ బిఆర్ఎస్ నేత కేశంపేట మాజీ ఎమ్మెల్యే వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక తిరుమల కాలనీలోని పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చోట్ల కెసిఆర్, జయశంకర్ కలిసి ముందుకు నడిచారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, పార్టీ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జూపల్లి శంకర్, యుగంధర్, కానుగు అంతయ్య, శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, చిన్న యాదగిరి, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ పట్వారీ, నాయకులు నక్కల వెంకటేష్, బిక్షపతి, భాను శర్మ, నందిగామ శ్రీనివాస్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ గౌడ్, నవీన్, విష్ణు, రవీందర్, ఇర్ఫాన్, దొడ్డి రవీందర్, శేఖర్, రాఘవేందర్, గుండు అశోక్, కంది రాఘవేందర్, పవన్ సింగ్, పాండు, రామకృష్ణ రెడ్డి, వినోద్, చీపిరి సాయి, సిద్దు యాదవ్, వెంకటేష్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, శ్రీకాంత్, ప్రవీణ్, రఘు, నవీన్ గౌడ్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ గీతం.. ఉద్యమానికి ప్రాణం..

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ఆటగా.. పాటగా.. ఉద్యమ గీతంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు గద్దర్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. గద్దర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని మండల పరిషత్ వద్ద ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తన పాటతో ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ తెలంగాణ ఉద్యమంలో కూడా పాటల ద్వారా ప్రజా చైతన్యం తెచ్చి నిరంతరం జనం కోసమే పని చేసిన నిస్వార్థ నాయకుడు గద్దర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ను అధికారంలోకి వస్తే చూడాలని ఆయన ఎంతో ఆశించారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే ఆయన వెళ్లిపోవడం బాధాకరమని అన్నారు. నిస్వార్థ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసమే పని చేసిన ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు, జేఏసి నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### హృదయాలు దోచిన జయశంకర్ జాతిపిత..

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** నిస్వార్థంగా ప్రజల కోసం పనులు చేసేవారు.. ప్రాణాలు సైతం ఇచ్చేవారు జాతిపితలవుతారు.. కానీ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పదవులు పొంది, కుటుంబాలకు కూడా పదవులు ఇచ్చినవారు జాతిపితలు ఎలా అవుతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. తెలంగాణతో నిజమైన జాతిపిత రాష్ట్రాన్ని దోచుకున్న కెసిఆర్ కాదని, రాష్ట్రం కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆచార్య జయశంకర్ మాత్రమేనని అన్నారు.

## రాజకీయ పార్టీలతో ఆర్డీవో సమావేశం

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఆర్డీవో ఎస్ఆర్ సరిత తమ కార్యాలయంలో బుధవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఎలెక్టర్లకు సంబంధించిన జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అలాగే, సంబంధిత జాబితాలను రాజకీయ పార్టీల వాట్సాప్ గ్రూపుల్లో కూడా షేర్ చేసినట్లు అధికారులు తెలిపారు. చౌదర్‌గూడ, కొత్తూరు మండలాల్లో ఓటర్ల సంఖ్య 1,200 దాటిన కారణంగా ఒక్కో కొత్త పోలింగ్ స్టేషన్‌ను ప్రతిపాదించారు. ఫరూక్‌నగర్ మండలంలో రెండు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న ప్రాంత ప్రజల సౌకర్యార్థం మరో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకరించాలని షాద్‌నగర్ ఆర్డీవో, ఎన్నికల నమోదు అధికారి విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ కృషి అమోఘం

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ భావజాల వ్యాప్తికర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు, ఆర్ట్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలే ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఆర్ట్స్ విభాగాధిపతులు, అధ్యాపక బృందం, బోధనా, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

### మహనీయులకు ఘన నివాళులు

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** షాద్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు దొడ్డి రవికుమార్, చౌదరిగూడెం అధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, ఉద్యమకారులు జంగారి రవి, మేకల వెంకటేష్, రవికుమార్ గౌడ్, సునీల్ రెడ్డి, అన్నారం బాలు నాయక్, గడ్డమిది రమేష్, గడ్డం జంగయ్య, యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, సిందం విఠలయ్యతో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ప్రజాసేవకు మరింత శక్తి, ధైర్యం, సంకల్పం ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ షాద్‌నగర్ ఇన్‌చార్జ్ అందె బాబయ్య మాట్లాడుతూ, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అనేక సంవత్సరాలుగా సిద్ధాంతపరంగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, షాద్‌నగర్‌తో పాటు రాష్ట్రంలో బీజేపీ విస్తరణకు విశేష కృషి చేశారని అన్నారు. తనకు షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చినప్పుడు పార్టీ నిర్ణయానికి కట్టుబడి, తన విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడని కొనియాడారు. రానున్న బీజేపీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పార్టీ అభ్యర్థిగా విజయం సాధించాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు అందె బాబయ్య తెలిపారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందసంతోషాలతో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ చారి, హరీష్, రవి నాయక్, చెన్నయ్య, ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.



డిపో ఆవరణలో నినాదాలు చేస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

### మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తెలంగాణ మజ్దూర్ యూనియన్ షాద్‌నగర్ డిపో ఆధ్వర్యంలో సాయిరాజా కన్వెన్షన్ హాల్లో సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి శ్రీ అశ్వత్థామ రెడ్డి గారు రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గారు తెలంగాణ మజ్దూర్ యూనియన్ షాద్నగర్ డిపో గౌరవాధ్యక్షులు రఘునాయక్ గారు రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డిపోలోని డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజ్ సిబ్బంది మహిళా సోదరీమణులు సూపర్వైజర్లు అత్యధిక అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన టీఎంయూ డిపో కమిటీని అశ్వత్థామ రెడ్డి గారు డిపో మేనేజర్ గారికి పరిచయం చేశారు డిపో అధ్యక్షునిగా జి వెంకటయ్య గౌడ్ కార్యదర్శిగా మాకం నర్సింలు జాయింట్ సెక్రటరీ మక్సుద్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలు ప్రచార కార్యదర్శి మహిళా నాయకులు ఋషి కుమారి రీజినల్ కమిటీ మెంబర్ అర్జున్ కుమార్ సీనియర్ నాయకులు తిరుపతయ్య రవీందర్ గౌడ్ డివి స్వామి రాకేష్ బాలరాజ్ జీవీఎం రావు ఎండి జహంగీర్ వెంకటేష్ పావని స్వప్న భారీ సంఖ్యలో డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.

### కాటి మంజుల దశదిన కర్మ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రవీందర్ యాదవ్

**షాద్‌నగర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఫరూఖ్ నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామ బీఆర్ఎస్ కుటుంబసభ్యురాలు కాటి మంజుల దశదిన కర్మ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంజుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బిశ్వ మాధవి రామకృష్ణ, సర్పంచ్ అశోక్ రెడ్డి, నాయకులు మల్లేష్ యాదవ్, రవి యాదవ్, గోద లక్ష్మయ్య, షాబాద్ మల్లేష్, లింగారెడ్డి, బుచ్చి రెడ్డి, నర్సింహయ్య, ఎస్. లక్ష్మయ్య, బలరాం, గణేష్, అశోక్ రెడ్డి, శశాంక్ తది తరులు పాల్గొన్నారు.



వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**పోయినవి**

★ M.B. No: 173/A/17, మిషన్ భగీరధా. గత నెల 02/07/2026 తేదీన వికారాబాద్ నుండి పరిగి వచ్చే బస్సు నందు పోయినది. బుక్ దొరికినచో తెలుపగలరు. ఫోన్ నెం: 7995660229.

**CHANGE OF NAME**

★ I Shaistha Khatoon, D/o Syed Niyamath Ali, Residing at 2-1-40/13b, Bhavani Nagar, Tandur Vikarabad District, TG-501141, have changed my name from Shaistha Khatoon to Shaista Anam for all future purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఘనంగా తీజ్ పండుగ



తీజ్ పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 6, (ప్రభాతవార్త) :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సైదోనిగడ్డ తండాలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు కలిసి గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలతో విశేష వేషధారణలో ప్రత్యేక పూజలు, సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, బీజేపి జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, బీజేపి రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ రజిత, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, రాజమల్లారెడినడ, దయానంద్ యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, రాజు నాయక్, నవీన్ రెడ్డి, జగన్ గౌడ్, శ్రీశైలం యాదవ్, జగన్ రెడ్డి, భాగ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజ్‌సుఖ్‌నగర్ కాలనీలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్

## కొత్త కోల్కుందలో తల్లిపాల వారోత్సవాలు

**మోమిన్‌పేట్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** శిశువు జీవితకాలం ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వడం తప్పనిసరి అని ఐసిడీఎస్ మండల పర్యవేక్షణాధికారిణి పుష్పలత అన్నారు. ఈ నెల 1 నుండి 7 వరకు జరుగుతున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలో భాగంగా గురువారం మండలపరిధిలోని కొత్త కోల్కుంద గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించడం అమృతంతో సమానమని, పిల్లలు జీవితాంతం ఆరోగ్యంగా ఉండి, వారి ఎదుగుదలకు కూడా తల్లిపాలు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. అంగన్వాడి టీచర్ గొంగమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడి కేద్రానికి వచ్చే పిల్లలకు మంచి క్రమశిక్షణతో, విద్యాబుద్దులతో పాటు శుభ్రమైన పౌష్టికాహారం అందిస్తు, బాలింతలకు, పాలిచ్చే తల్లులకు, గర్భిణీ స్త్రీలకు సమయానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ హాజరైన ఆమె మాట్లాడుతు తల్లి పాలు ఇవ్వడంలో బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో పాటు తల్లికి బిడ్డకు మద్య ఆప్యాయత కూడా పెరుగుతుందని, కనుకా ప్రతి తల్లి బిడ్డకు తల్లి తొలిసారి ఇచ్చే పాలలో కొలెస్ట్రాల్, యాంటి బాడీలు సమృద్ధిగా ఉంటాయని అందుకే తల్లి పాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని అన్నారు. కోల్కుంద గ్రామ అంగన్వాడీ కేంద్రంను టీచర్ గొంగమ్మ క్రమం తప్పకుండా కేంద్రాన్ని సక్రమంగా, సమయపాలనతో పాటు పిల్లలకు ఆటాపాటలతో విద్యాబుద్దులు నేర్పిస్తూ మండలంలోనే ఆధర్శం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ ఏఎన్ఎం నవమణి, తల్లులు, గర్బిణులు, కిశోర బాలికలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం.

## తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లేడు చంద్ర గూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చిన్నారులకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ శారద అన్నారు. గురువారం మండలంలోని చింతకుంట తండా గ్రామంలో తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దేవి రాంచరణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు తాగిన పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని" పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే వివిధ ఆరోగ్య ప్రయోజనాలను, తల్లికి చేకూరే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీల, వసంత, పుష్ప, సరోజ, ఆశా కార్యకర్తలు సావిత్రి, సంధ్య, నర్సింలు, ఆంజనేయులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయం ద్వారా రైతులకు మేలు

**కేంద్ర నీతి ఆయోగ్ సభ్యులు కె.వి రాజు సూచన**

**కందుకూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త):** కందుకూరు మండలంలో



హార్టికల్చర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పంటల సాగును గురువారం కేంద్ర నీతి ఆయోగ్ సభ్యుల బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో రైతు మనీష్ రెడ్డి సాగు చేస్తున్న పామాయిల్ తోటలో సందర్శించారు. పంటల సాగులో రైతు చూపుతున్నశ్రద్ధ, చెట్ల ఎదుగుదలను చూసి అభినందించారు. పామ్ ఆయిల్ పంటల సాగులో తెలంగాణ ముందు వరుసలో నిలుస్తుందని ఇది రైతులకు లాభదాయకమైన ఈ పంట సాగును మరింత విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అనంతరం లేమూరు గ్రామంలో అబీద్ అహ్మద్ సాగు చేస్తున్న కూరగాయల పంటలను సందర్శించారు. కూరగాయల సాగులో రైతులు నూతన వంగడాలను శాస్త్రీయ విధానంలో పండించడం వల్ల అధిక దిగుబడులు వస్తున్నాయని కూరగాయలతో పాటు పాడి పరిశ్రమను రైతులు చేపట్టడం అభినందనీయమని వ్యవసాయంలో సమగ్రమైన సాగు విధానాలను పంటలను సాగు చేయాలని రైతులకు ఈ విధానం వల్ల లాభాలు పొందే అవకాశాలు ఉంటాయని శ్రమకు తగ్గ ఫలితం ఉంటుందని సూచించారు. రైతుల ఆసక్తిని బట్టి ఆయా ప్రాంతాల నేల స్వభావాలను బట్టి పంటలు వేసే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశా శర్మ తో పాటు రూపస్ మరియు ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ సరోజినీ ఉద్యాన శాఖ అధికారి సురేష్, సౌమ్య, సుమంత్, శ్రవణ్, మల్లేష్ తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యకు అండగా అమెజాన్ సంస్థ ప్రతినిధులు



**కందుకూరు, ఆగస్టు 6, (ప్రభాతవార్త):** విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులు చేరుకునేలా అమెజాన్ సంస్థ ద్వారా ప్రోత్సాహకం ఎల్లవేళలా ఉంటుందని అమెజాన్ సంస్థ ప్రసన్నిధులు సాజీ తాతాజీ మరియు పార్థసారధిలు సూచించారు. గురువారం అమెజాన్ సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు, మహేశ్వరం ,యాచారం, మండలాల్లోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 135 లాప్టాప్ లను అందించారు. కందుకూరు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సరిత ఎంఈఓ నరసింహ పాల్గొని ఆయా పాఠశాలల విద్యార్థులకు లాప్టాప్ లను అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎందులోనూ తక్కువ కాదని దానికి తోడు కార్పొరేట్ స్థాయి కంపెనీలు విద్యాభివృద్ధికి ఇలాంటి సేవలను అందిస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అమెజాన్ సంస్థ ప్రతినిధులు కందుకూరు మండలం తో పాటు పరిసర మండలాల ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక ప్రోత్సకాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నారని వారిని అధికారులు అభినందించారు ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగి విద్యార్థుల భవిష్యత్తుకు మేలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహిరంగంగా మద్యం తాగిన ముగ్గురికి జరిమానా

**-సామాజిక సేవకు కోర్టు ఆదేశాలు**

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

బహిరంగ ప్రదేశాలో మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కల్గించిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. బహిరంగంగా మద్యం తాగుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా ఎల్‌బి నగర్ మేజిస్ట్రేట్ వారికి జరిమానా విధించడంతో పాటు మూడు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సామాజిక సేవ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ముగ్గురితో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించే పనులను చేయించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై ఘట్‌కేసర్ పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని, ప్రజలు శాంతిభద్రతలకు సహకరించి, ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి తెలిపారు.



## నాగారంలో ఉత్సాహంగా తల్లిపాల వారోత్సవాలు

**ధారూర్, ఆగస్టు 6, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని నాగారం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి ్మ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నవజాత శిశువులకు తల్లిపాలు అమృత తుల్యమని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని సర్పంచ్ లక్ష్మి ్మ, అంగన్వాడీ సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాల వల్ల తల్లీ బిడ్డ ఇద్దరి ఆరోగ్యమూ మెరుగ్గా ఉంటుందని తెలిపారు. అనంతరం యూనిఫాం లను చిన్నారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తల్లిదండ్రులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సూపర్వైజర్ అంగన్వాడి సిబ్బంది తదితరులు

## తాడిపర్తిలో తల్లిపాల వారోత్సవాలు

**యాచారం ,ఆగస్టు 6, ప్రభాతవార్త:**

యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిడిపిఒ వినిత దేవి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ తులసి, గ్రామ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ అంగన్వాడీ టీచర్స్ గ్రామ మహిళలు పెద్దలు తల్లులు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది . వారు మాట్లాడుతూ..ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు నిర్వహిస్తారు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు ఉత్తమ ఆహారమని తెలియజేశారు. శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల నిరోధక శక్తి నీ పెంపొందించేందుకు తల్లి శిశువు మధ్య అనుబంధాని బలోపితం చేయెందుకు తల్లిపాలే శిశువుకి మొదటి టీకా మొదటి సంపూర్ణ ఆహారం మహిళలకు వీటిపైన అవగాహన కల్పించారు.

## గ్రామాలలో నాణ్యమైన త్రాగునీరు అందజేయాలి

**మోమిన్‌పేట్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** గ్రామాలలో పరిశుద్ధమైన, నాణ్యతో వచ్చే భగీరథ నీళ్ళు సరఫరా చేయాలని వికారాబాద్‌న సబ్ డివిజన్ క్వాలిటీ విజిలెన్స్ కంట్రోల్ అధికారిణి తేజశ్వీరెడ్డి తెలిపారు. గురువారం ఆమె మోమిన్‌పేట్ మండల రిధిలోని వెల్‌చాల్, గోవిందాపూర్ గ్రామాలను అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో నీరు కలుషితం అయ్యే అవకాశాలుంటాయి కనుకా గ్రామాల లో త్రాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఎప్పటికప్పుడు నీటిని వ రి శీ లిం చా ల ని సూచించారు. అదే విధంగా మంచి నీటి ట్యాంకులను ఎపుడె పుడు కడిగి శుభ్రం చేస్తారని వాటర్ మెన్‌లను అడిగి తెలుసుకున్నారు. అలాగే ట్యాంకుల లోఎంత బ్లీచింగ్ పౌడర్ వేస్తారని, ఎక్కడైనా లికేజీ సమస్య ఉంటే తక్షణం మరమ్మతులు చేయాలని సూచించారు. ఒక్కో ట్యాంకులో ఎంత నీరు వస్తుందని ప్రశ్నించారు. భగీరథ నీరు రానప్పుడు ఎలా నీటిని సరపరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయంగా బోరుబావుల నుండి నీటిసరఫరా చేస్తున్నామని వాటర్‌మెన్‌లు బదులిచ్చారు. అనంతరం పంచాయతీకార్యాలయంలో రికార్డులన్నీ పరిశీలించారు. త్రాగు నీరు సరఫరాపై కేంద్ర భృందం వారు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఈఎస్ ఏఇ అభిషేక్ తివారి, పంచాయతి కార్యధర్శులు వెంకటశ్వర్ రెడ్డి, జగన్నాధ్ రెడ్డిలు, వాటర్‌మెన్‌లు, పంచాయతి కారోబార్లు నర్సింలు, మల్లేష్, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.



## గోడపత్రిక విడుదల

**జిల్లేడు చౌదరి గూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఈనెల 23వ తేదీన సిపిఎస్ ఉద్యోగులతో హైదరాబాదులో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ గోడపత్రికను గురువారం జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ సి పి ఎస్ ఈ యు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ చంద్రకాంత్ మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలత ,తహసీల్దార్ కార్యాలయం లో ఉప తహసిల్దార్ భా స్కర్, సిబ్బందితో కలిసి గోడపత్రిక విడుదల చేశారు. అంతకుముందు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఉప తహసీల్దార్ భాస్కర్‌అ,ధ్యక్షులుగా దానగాళ్ల నరేష్,ప్రదానకార్యదర్శిగా పంచాయతీ సెక్రటరీ మహేందర్ కోశాధికారిగా ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో హన్మంత్ రెడ్డి .పంచాయతీ కార్యదర్శులు మహేందర్,ఆనంద్, రాధిక,సుధాకర్, ఉపాధ్యాయులు , మహేష్, మహేష్,చెన్నయ్య, నరేష్, జగన్ , భాస్కర్ పాల్గొన్నారు.



కేశంపేట మండల కేంద్రంలో జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి

**కేశంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన మహాయోధుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్ర˘హానికి పూలమాలలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మండల బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సాధనకోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన ఆశయాలు, సిద్ధాంతా లను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవోలు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు కామ్లేకార్ నవీన్ కుమార్, తలసాని వెంకటరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్,నాయకులు పర్వత్ రెడ్డి,సోప్పరి రామకృష్ణ, యాదగిరి, నరేష్,సలీం, బైకని శేఖర్ యాదవ్,సాజీద్, దశరథ,రాము,నరేందర్, నాగేష్,అనిల్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూడూరులో ఘనంగా జయశంకర్ జయంతి



పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ఎంపిడిఓ పాండు తదితరులు

**పూడూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంత ˘కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురు వారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంతో పాటు మండల పరిధిలోని ఎన్కెపల్లి,కడ్మూరు,తదితర గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాలను ఎలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు దయాకర్,శివశంకర్,ఎంపిడిఓ పాండు,ఎంపిడిఓ సూపరింటెండెంట్ శివప్రకాష్,సీనియర్ అసిస్టెంట్ శివకుమార్,జూనియర్ అసిస్టెంట్ షేర్‌ఖాన్,పంచాయతి కార్యదర్శి వెంకట్‌రెడ్డి విద్యా,ఉపాధిహామీ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కొరకు జీవితమంతా అంకితం చేసిన మహనీయుడు జయశంకర్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితమంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్‌యని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ కాచవాని సింగారంలో స్వర్గీయ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వై. సుదర్శన్ రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించి ఎన్నో దశాబ్దల పాటు ఉద్యమానికి దిశానిర్ధేశం చేసిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మన్యం, నాయకులు జమ్ముల ప్రభాకర్ రెడ్డి, శేషగిరిరావు, గిరి గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



కాచవాని సింగారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.



ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పాలకవర్గ సభ్యులు

## జయశంకర్‌కు ఘన నివాళి

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఎల్లంపేట్ మున్సిపల్ కార్యాలయములో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి, కమీషనర్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ సభ్యులు, సెక్షన్ ఆఫీసర్లు, వార్డ అధికారులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో జయశంకర్ జయంతి

**మేడ్చల్, ఆగస్టు 6. ప్రభాతవార్త :** ఆచార్య జయశంకర్ జయంతిని వేడుకలను మేడ్చల్ పట్టణంలోని కేఎల్‌ఆర్ కమాన్ వద్ద జయశంకర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు చీదు వీరభద్రా రెడ్డి, ప్రవీణ్, సత్యపాల్ రెడ్డి, భాస్కర్, రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్, కిష్టాపూర్ పూడూర్ డివిజన్‌ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్, మల్లేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ శంకర్ జయంతి



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**కొడంగల్,అగష్టు 6ప్రభాతవార్త:** తెలంగాణా జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను కొడంగల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్మేన్ శంకర్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్‌లు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం రొడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు పరిహారం చెక్కులను తహశీల్దార్ రాంబాబుతో కలిసి అందజేశారు. అలాగే స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ వాణిశ్రీమధుసుదన్‌యాదవ్, తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

## సిసిరోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మేన్

**కొడంగల్,అగష్టు 6,ప్రభాతవార్త:**

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ గురువారం ప్రారంబించారు. పట్టణ శివారులోని సిద్దనొంపు పడమటి అంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు పనులను చైర్మేన్ ప్రారంబించారు. అంతకుముందు ఆయన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మేన్ మాట్లాడుతూ మహిమాన్వితం కలిగిన అంజనేయ స్వామి ఆలయానికి నిత్యం భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారని, ఆలయానికి వచ్చే భక్తులకు రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో భక్తులకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ప్రత్యేక నిధుల మంజూరీతో సీసీ రోడ్డు పనులను ప్రారంబించడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ హిందువాహిని యువకుల బృంధం, కొడంగల్ వాసులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మేన్

# 10వ తేదీ నుంచి బిజెపి హర్ ఘర్ తిరంగా యాత్ర షురూ..

**శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

బిజెపి బలోపేతానికి నాయకులు సమిష్టిగా కలిసి పనిచేయాలని, పార్టీ ఆదేశాలకు కట్టుబడి నాయకులు మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ బిజెపి కార్యవర్గ సమావేశం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపిని మరింత బలోపేతం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 15వరకు హర్ ఘర్ తిరంగా యాత్ర, కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చ అధ్యక్షులు ఆధ్వర్యంలో ట్రాక్టర్స్ ర్యాలీ నిర్వహించాలని, ప్రతి బిజెపి కార్యకర్త తమ ఇళ్లపై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బిజెపి పార్టీ పిలుపు నిచ్చె కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ బోడ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు జగన్‌గౌడ్, రాజిరెడ్డి, సుగుణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంధ్యారెడ్డి, అలియాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, మున్సిపల్ పార్టీ ఇన్‌చార్జి హనుమాన్‌దాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, జిల్లా ఎస్సీమోర్చ అధ్యక్షులు కైర యాదగిరి, కౌన్సిలర్‌లు దీపికావరప్రసాద్‌రెడ్డి, కైర గణేశ్, పార్టీ నాయకులు మామిండ్ల అశోక్, శరత్‌కుమార్, మల్యాల మహేశ్, గౌరారం రమేశ్, బ్రహ్మానందరెడ్డి, సామల నరసింహ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లోని రాయల్ పంక్షన్‌హాల్‌లో మున్సిపల్ బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, పలువురు నాయకుల దృశ్యం



## ఘనంగా వనమహోత్సవం

**తలకొండపల్లి, ఆగస్టు1, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో శనివారంనాడు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆసన్న ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరికీ వనమహోత్సవం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి సమీపంలో మొక్కలను పెంచుకోవాలని ప్రతి ఇంటికి ఐదు రకాల మొక్కలను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. చెట్లునాటడం ద్వారా మానవ సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని, మనుషులకు అవసరమవు ప్రాణవాయుని సైతం అందిస్తాయని ఆమె తెలిపారు. గాలితోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం అందించి వర్షాలు రావడానికి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచుకోవాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గ్రామ పంచాయతీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మృతి ఆర్థిక సాయం అందించిన నాయకులు

**తలకొండపల్లి, ఆగస్టు1,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన గుద్దేటి లక్ష్మమ్మ(62) అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వృద్ధురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్‌రెడ్డి అందించిన రూ.4వేలు ఆర్థిక సాయాన్ని మృతురాలి కుమారుడు వెంకటయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుద్దేటి బాలయ్య యువజన కాంగ్రెస్ నాయకులు రాజకుమార్ గోపురం రఘు శీను లాలయ్య కనకయ్య మల్లయ్య మహేష్ ఆంజనేయులు చంద్రయ్య బాలస్వామి రవితేజ తదితరులున్నారు.

**గట్టు ఇప్పలపల్లి లో**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పల పల్లి గ్రామానికి చెందిన బోయ బాలమ్మ(60), శనివారం నాడు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వార్డు సభ్యులు శెట్టి రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వ్యక్తిగతంగా రూ .2వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శెట్టి రాజశేఖర్

## ఇంటి నిర్మాణానికి సిమెంట్ పంపిణీ

**తలకొండపల్లి, ఆగస్టు1,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బోలలక్ష్మమ్మ ఇంటి నిర్మాణంకోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఉచితంగా సిమెంటును పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో లక్ష్మమ్మ ఇంటికి అవసరమగు సిమెంటును ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఆర్థిక స్తోమత లేని వారికి ఇంటి నిర్మాణానికి కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నామని, ఇంటికి అవసరమగు మెటీరియల్ను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పెరుమాల లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ లోకం కోటేశ్వర్ వార్డు సభ్యులు కుమార్ అలివేలు ఆంజనేయులు శ్రీకాంత్ పాండు లింగం నరసింహ శ్రీరామ్ శీను తదితరులు ఉన్నారు.

## అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభం



**జిల్లేడు చౌదరి గూడెం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జిల్లాడు చౌదరి గూడెం మండలంలోని జిల్లేడు గ్రామంలో గురువారం అంతర్గత మురుగు కాలువ పనులనుసర్పంచ్ మోనిక శశిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించడం, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఈ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా రోడ్లపైకి మురుగునీరు రాకుండా నిరోధించి, గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దనున్నారు. ప్రజలు దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామస్తుల ఆరోగ్య భద్రతకు ఇది ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇలిటం ఎల్లేశ్వర్, మహేష్, ప్రభాకర్, అనంతి శేఖర్, చెన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు సైకిళ్ల పంపిణీ



నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల గురువారం హైదరాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30మంది విద్యార్దులకు సైకిళ్లను పంపిణీ చేశారు.రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీవైభవ్ సంఘానియా మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి ప్రతిరోజు ఎక్కువ దూరం ప్రయాణించి పాఠశాలకు వచ్చే విద్యార్దులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని,వారి విద్యాభ్యాసాన్ని మరింత ప్రోత్సహిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ మహవీర్ జైన్,పిడి శ్రీనివాస్,సభ్యులు రామ్‌రాజ్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ గురువారం జోనల్ కమీషనర్ రాధికాగుప్తాని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం లోని విజయపురి కాలనీ,సింహపురి కాలనీలకు బ్రిడ్జి నిర్మాణానికి పరిపాలనా ఆమోదం లభించిదన్నారు .వివిధ కాలనీలలో పార్కులఅభివృద్ధి పనులకు కూడా కమీషనర్ ఆమోదం తెలి పారన్నారు.నాగారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన జోనల్ కమీషనర్ రాధికాగుప్తాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో అభివృద్ధి పనులకు చేయుటకు ఆమోదం అయిన పత్రాన్ని చూపిస్తున్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




అనురాగ్ యూనివర్శిటీలో మాదకద్రవ్యాల వ్యతిరేక, రోడ్డు భద్రత, ర్యాగింగ్ నిరోధక చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులచే ప్రమాణం చేయిస్తున్న రోడ్‌సేఫ్టీ డీసీపీ ఐనపర్తి లక్ష్మి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 6, ప్రభాత వార్త:** విద్యార్థులు చెడు వ్యవసనాలకు దూరంగా తమ భవిష్యత్తు కొరకు పట్టుదలతో శ్రమించాలని రోడ్డు సేఫ్టీ డిసిపి ఐనపర్తి లక్ష్మి అన్నారు. పోచారం డివిజన్ అనురాగ్ యూనివర్శిటీలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేకంగా, ర్యాగింగ్ నిరోధకంపై, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోడ్డు సేఫ్టీ డిసిపి ఐనపర్తి లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వలన జరిగే అనర్థాలు వివరించారు. ప్రతి విద్యార్థి విద్యనేర్చుకునే దశలోనే అన్ని విషయమాలపై సామాజిక బాధ్యత, క్రమశిక్షణ కల్గియుండాలని, సురక్షిత జీవన విధానంపై అవగాహన ఉండాలని అన్నారు. ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి. సీతారాం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. జీవితానికి కుటుంబానికి విలువనిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నిర్మూలన, ర్యాగింగ్ రహిత క్యాంపస్ నిర్మాణం, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు మంచి బాధ్యతయుత పౌరులుగా ఎదగడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ వి. విజయ్‌కుమార్, అసోసియేట్ డీన్ కె.ఎస్. చలపతి డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆడ్మిషన్స్ ఎం. శ్రీనివాస్‌రావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కల్నల్ ఆర్. వెంకటేశన్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, జగన్నాథ్, యూనివర్శిటీకి చెందిన దాదాపు అయిదు వేల మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాలతో ఊరెగింపుగా వెళ్తున్న మహిళలు , బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

**కొత్తూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి బోనాల సందర్భంగా డప్పుల దరువులు, శివశత్తుల ఆటలు, యువకుల నృత్యాలతో వీధులు సందడిగా మారాయి. పలహార బండ్లను అందంగా అలంకరించి, వాటిని ఊరేగింపుగా తీసుకెళ్లిన భక్తులు పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనగా.. డప్పుల మోతకు యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. శివశత్తుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామ ప్రజల ఐక్యతను చాటుతున్నామని తెలిపారు. గ్రామ దేవతల పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. బోనాల వేడుకలు ప్రశాంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, కమ్మరి జనార్దన్ చారి,మాజీ ఎంపీటీసీలు జంగ గళ్ళ కృష్ణయ్య,బ్యాగరి యాదయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బండి కృష్ణ,ప్రభాకర్ రెడ్డి,రాజు,రవి నాయక్,శివ చారి,శంకర్ రెడ్డి, వడ్ల బాలరాజ్,మేకల రాఘవేందర్ యాదవ్,అనిల్, కొండారెడ్డి సుమన్,రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



లాల్‌గడిమలక్‌పేట్‌లో (5వ వార్డులో) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కౌన్సిలర్ల దృశ్యం

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని (5వ వార్డు) లాల్‌గడిమలక్‌పేట్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో (5వ వార్డులో) మున్సిపల్ జనరల్ నిధులు సుమారు 6లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్‌లోని వివిధ వార్డులలో మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించటానికి పురపాలక సంఘం నుంచి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కౌన్సిలర్లు టి.స్వప్నరాంప్రసాద్, తలారి మౌనికబాబు, కైర గణేశ్, మున్సిపల్ ఎఇఇ సనాషాహిన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**..ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులు..**

అలియాబాద్ మున్సిపల్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమాలు చేయటంతో పాటు ఆయన ఆలోచనలు, త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్, నాయకులు కంటం కృష్ణారెడ్డి, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొని ప్రొ.జయశంకర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## గాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మోటార్‌సైకిల్ అదుపుతప్పి కింద పడగా తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓవ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ ఇస్మాయిల్‌ఖాన్‌గూడకు చెందిన కొండకళ్ల మహేశ్ (37) గత నెల 26వ తేదీ రాత్రి 10:30 గంటలకు బైక్‌పై వస్తుండగా ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తన హోండాయాక్టివపై భువనగిరి మండలం అనంతారం గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవుషాపూర్‌లో జాతీయ రహదారిపై ఫార్చున్ కీర్తి వెంచర్ వద్ద రాగానే ప్రమాదవశాత్తు బైక్ జారడంతో బైక్ మీద నుండి కింద పడి తలకు తీవ్ర గాయమై మహేశ్ అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అంబులెన్సులో వెంటనే చికిత్స నిమిత్తం మేడిపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి కోమాలోకి వెళ్లినట్లు తెలిపారు. కుటుంబసభ్యులు మెరుగైన చికిత్స కోసం మహేశ్‌ను గాంధీ కి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహేశ్ గురువారం ఉదయం 6:30 గంటలకు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని

## దౌల్తాబాద్‌లో మొక్కలు నాటిన అధికారులు



కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్,డీటీ

**దౌల్తాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొం దించే ఉద్దేశంతో తహ సీల్దార్ వెంకట స్వామి, డిప్యూటీ తహ సీల్దార్ వెంకటాచారి ఆధ్వ ర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి నీరు పోశారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,పరిసరాలను పచ్చగా,పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు ఈ సంధర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ రఘు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

**శంషాబాద్, ఆగస్టు6 ,ప్రభాతవార్త :**

అమెరికాలో తెలుగు మహాసభలు ముగించుకొని గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావుకి రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, పొన్నమోని మల్లేష్ యాదవ్, సాబాధ విజయ్ కుమార్, చేడం వెంకటరమణ గుప్తా, కొత్త సోల్కర్ రెడ్డి, శేఖర్, రామారావు సాయి స్నేహిత్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు విద్యార్థులు

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**యాచారం, ఆగస్టు6,ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గ్రీన్ ఫార్మాసిటీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కురుమిద్ద ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ భద్రతపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సాంకేతికత పెరుగుతున్న నేటి కాలంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వాడకంపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా ఫిర్యాదు చేయాలని సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొండిగౌరెల్లిలో భూముల రీసర్వే ప్రారంభం

: ఆర్డీఓ పరిశీలన



మొండి గౌరెల్లిలో రిసర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు, పాల్గొన్న రైతులు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి

**యాచారం ఆగస్టు 6, ప్రభాతవార్త:**

యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో గల సర్వే నంబర్ 127, 19, 68 పరిధిలోని అసైన్డ్ భూములపై గురువారం రెవెన్యూ అధికారులు సమగ్ర రీసర్వేను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కోలన్ రమాదేవి, పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి, స్థానిక తహసీల్దార్ అయ్యప్పలతో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, 1972 నుంచి ఇప్పటివరకు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత సాగు వివరాల రికార్డులను పారదర్శకంగా సరిపోల్చి చూస్తున్నామని తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన అసలైన పేద రైతులకు పూర్తి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ముందు నిరాహార దీక్ష ప్రారంభం!

**కొందుర్గు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కొందుర్గు ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ షాద్నగర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు.

బి ఆర్ ఎస్ సంఘీభావం! ఆస్పత్రి ముందు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్ష శిబిరానికి బి ఆర్.ఎస్. మండల నాయకులు ఎదిర రామకృష్ణ, మీదిగడ్డ బాబురావు, తాండ్ర ప్రేమ్ కుమార్, కేతావత్ గోపాల్ నాయక్ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు. సాయంత్రం తహసిల్దార్ కార్యాలయం వెళ్లి ఆసుపత్రి స్థాయిని పెంచి, మౌలిక వసతులు కల్పించాలని తహసిల్దార్ ఆజామలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తహసిల్దార్ వారికి హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలి

**కొడంగల్,ఆగష్టు 6,ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యం బలోపేతానికి భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్, మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ అన్నారు.గురువారం కొడంగల్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వారు విలకరులతో మాట్లాడారు.కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతంగా 100శాతం పూర్తి చేయడం హర్షణీయమన్నారు.ఈ మహత్తర కార్యక్రమం కృషి చేసిన బూత్ లెవల్ ఆఫీసర్లు,బూత్ లెవల్ ఏజెంట్లు,పార్టీనాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.ప్రత్యేకంగా ప్రతి గ్రామం,ప్రతి బూత్ స్థాయిలో అంకితభావంతో పనిచేసిన సిబ్బంది వల్లే విజయాన్ని సాధించగలిగామని వారు పేర్కొన్నారు. ఒకముందు కూడా ఓటరు హక్కులను పరిరక్షిస్తు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడబంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**పెద్దేముల్,ఆగస్టు 6, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, పట్లోల అనిల్, సభ్యత్వ అభియాన్ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర బాధ్యులు ఆనందం డిమాండ్ చేశారు. గురువారం పెద్దేముల్ మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల బస్వరాజ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను తక్షణమే ప్రకటించాలని కోరారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకొని త్వరగా ఫిట్‌మెంట్ ఖరారు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేయాలని స్పష్టం చేశారు.విద్యాశాఖలో 190 జీవోను అమలు చేయాలని సూచించారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



అలాగే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దును అమలు చేయాలని కోరారు. ఎంప్లాయ్స్ హెల్త్ స్కీమ్ పేరిట ఉద్యోగుల వేతనాల్లో ప్రతినెలా కోతలు విధిస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో ఎక్కడా హెల్త్ కార్డులు సక్రమంగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల జీతాల కోతపై ఉన్న శ్రద్ధ, హెల్త్ కార్డుల జారీలో వాటి విధివిధానాల రూపకల్పనలో కనిపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు ప్రభాకర్ రావు, పండరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించాలి

**దోమ,ఆగస్టు 6,ప్రభాతవార్త:** ప్రభుత్వం వెంటనే ఉద్యోగులందరికి పిఆర్సి ప్రకటించాలని వికారాబాద్‌జిల్లా యూటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యప్ప డిమాండ్ చేశారు.గురువారం నాడు మండల పరిధిలోని గూడూర్,శివారెడ్డిపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమమునిర్వహించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలు డిఏలు,పిఆర్సిలు317 జీఓను సవరించాలని అన్నారు.రేపు జరగబోయే యుఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యములో నల్లబ్యాడ్జి దరించి ప్రతి పాఠశాలలో నిరసన వ్యక్తం చేయాలని తెలిపారు.మండల స్థాయి,రాష్ట్రస్తాయిలలో జరిగే ధర్నా కార్యక్రమములో ఉపాధ్యాయులందరు పాల్గొనాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో టి సి టి ఎఫ్ మండల అధ్యక్షుడు వి.మేగ్యానాయక్,టిఎస్‌యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు రాములు,నరేందర్,ఎఫ్‌డబ్ల్యుఎఫ్ మండల కన్వీనర్ డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జైలు భరోని విజయవంతం చేయండి



జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారం చేసిన సిఐటియు మండల కార్యదర్శి నర్సింగ్‌రావు

**కీసర,ఆగస్టు6,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 10వ తేదీన జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి బంగారు నర్సింగ్‌రావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల యొక్క స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలను,హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమాన్ని సిఐటియు నిర్వహిస్తుందని ఇందులో యావత్ కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అహ్మద్‌గూడ,దుబాయ్ బిల్డింగ్,దమ్మాయిగూడ,ఆర్‌జికే కాలనీ, డబుల్ బిహెచ్‌కే ప్రాంతంలోని మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.